ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ఐఏఎస్- జిల్లా శిక్షణలో ఉన్న ఐఏఎస్ అభ్యర్థుల పురోగతిపై ప్రత్యక్షమైన సమాచారమును (firsthand information) తెలుసుకొనుటకు లాల్ బహుదూర్ శాస్త్రి జాతీయ పరిపాలన అకాడమి (LBSNAA), ముస్సోరీ వారుఅభివృద్ధి చేసిన "కాడర్ అధికారుల పని తీరు మూల్యంకన మాత్రిక" పై సలహాలు ఇచ్చుటకు సీనియర్ అధికారులతో కమిటి నియామకము - ఉత్తర్వులు - జారీ.

సాధారణ పరిపాలన (అతిగోపనియ .ఏ) శాఖ

జి ఓ ఆర్ టి సంఖ్య. 263 తేది: 07.02.2019

పరిశీలించండి:-

సంచాలకులు, లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ పరిపాలన అకాడమి, ముస్సోరీ, వారి లేఖ సంఖ్య. 13011/32/1/2018-TRGIND, dt. 28.12.2018.

<<o>>

ఉత్తర్వులు :-

పైన సూచిక నందు, లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ పరిపాలన అకాడమి, ముస్సోరీ వారు, జిల్లా శిక్షణలో ఉన్న ఐఏఎస్ అబ్యాసకుల పురోగతిపై ప్రత్యక్షమైన సమాచారమును (firsthand information) తెలుసుకొనుటకు గాను ఒక మాత్రికను అభివృద్ధి పరచినారని తెలియజేసారు. జిల్లా శిక్షణ కార్యక్రమ ప్రమాణికరణాలను సులభతరం చేయుట మరియు శిక్షణ యొక్క నాణ్యతా ప్రామాణికాలను బాగా అంచనావేయుట దీని లక్ష్యం. అకాడమి వారు అందించిన నూతన కార్యక్రమ జాబితాకు, జిల్లా శిక్షణ కార్యక్రమాల మధ్య గల అనుగుణ్యతా స్థాయి సమాచారంను కూడా ఈ మాత్రిక అందించగలదు. ఈ మాత్రిక లోని వివిధ బాగాలు మరియు వాటికి కేటాయించిన సాపేక్ష పని బారాలపై సలహాలు పంపమని అకాడమీ వారు కోరుతూ శిక్షణ కార్యక్రమ అంచనాలో వెంటనే ఈ మాత్రిక వాడుకను ప్రవేశ పెట్టమని కోరినారు.

2. పై విషయమును జాగ్రత్తగా పరిశిలించిన పిదప,లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ పరిపాలన అకాడమి, ముస్సోరీ వారు అభివృద్ధి పరచినా "జిల్లా శిక్షణలోని కేడర్ అధికారుల పని తీరు ముల్యాంకన మాత్రిక" నుపరిశిలించి ముఖ్యముగా మాత్రిక లోని వివిధ బాగాలు మరియు వాటికి కేటాయించిన సాపేక్ష పని బారాలపై సలహాలు ఇచ్చుటకుగాను, ఈ క్రింద సీనియర్ అధికారులతో కూడిన కమిటిని నియమించడమైనది:

1.	Dr. మన్మోహన్ సింగ్, ఐఏఎస్ (1985), ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (భూమి & దేవాదాయ),రెవిన్యూ శాఖ.	--	సభ్యుడు
2.	Dr. డి సాంబశివ రావు, ఐఏఎస్ (1986), ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (CT, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు), రెవిన్యూ శాఖ	--	సభ్యుడు

(త్రిప్పి చూడుడు)

3.	Dr. శ్రీకాంత్ నాగులపల్లి, ఐఏఎస్ (1998),ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ), సాధారణ పరిపాలన శాఖ.	--	సభ్యుడు-కన్వీనర్

3. పై కమిటీ వారినిపై విషయమునకు సంబంధించిన తమ యొక్క నివేదికను ఒక నెల లోపు తప్పనిసరిగా అందించాలని కోరడమైనది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ వారి ఆదేశములమేరకు మరియు వారి పేరు మీదుగా జారిచేయడమైనది)

అనిల్ చంద్ర పునేఠ

ప్రభుత్వప్రధానకార్యదర్శి

ప్రతి

సంబంధితఅధికారులందరికి.

<u>నకలు ప్రతి:</u>

సంచాలకులు, లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ అకాడమి, ముస్సోరి.

డైరెక్టర్ జనరల్, ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ, బాపట్ల.

అన్ని జిల్లాల కల్లెక్టర్లు మరియు జిల్లా మేజిస్ట్రేట్లు.

విడి ప్రతి/స్టాక్ ఫైల్.

// ఉత్తర్వులమేరకుజారిచేయడమైనది //

విభాగాధికారి (అతిగోపనీయ)